మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 11.5.2024

హైదరాబాద్ HYDERABAD

పేజీలు: 14+4 Pages: 14+4

సంపుటి (Volume): 13 || సంచిక (Issue): 337 || వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

• చిందేసిన సిరిసిల్ల





# పేదల విరోధి బీజేపీ

**బీజేపీ ఎజెండాలో ఉన్నది శ్రీమంతులు, పెట్టుబడిదారులే.. రైతులు, కూలీలు లేనే లేరు**

**కార్పొరేట్లకు లక్ష కోట్ల ట్యాక్స్ మాఫీ చేసిన మోదీ.. లక్షలమంది బతికే చేనేతపై జీఎస్టీ**

- గోదావరి నీళ్లను ఎత్తుకపోతానని మోదీ అంటున్నడు
- ఇక్కడున్న కాంగ్రెస్ సర్కారోళ్లు నోరు మెదుపుతలేదు
- ఇది మూర్ఖపు ప్రభుత్వం.. మూర్ఖపు ముఖ్యమంత్రి
- ఆటో కార్మికులు అన్నమో రామచంద్రా అంటున్నరు
- హామీలు అమలు చెయ్యలేదు.. ఇస్తరన్న ఆశ లేదు
- సిద్దిపేట మట్టికి వందనం.. గుండె నిండా సంతోషం
- నేతన్నల కోసం మాట్లాడినందుకే నా గొంతుపై నిషేధం
- జిల్లాలను తీసేస్తే ఊరుకుందామా? కొట్లాడుదామా?
- సిరిసిల్ల, సిద్దిపేట రోడ్‌షోల్లో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

› 2

**• లక్ష మెజార్టీతో గెలిపించాలి**

తెలంగాణలో అభివృద్ధి కొనసాగాలంటే, మన హక్కులు మనకు దక్కాలంటే బీఆర్‌ఎస్ అభ్యర్థులు గెలవాలి. అసెంబ్లీ ఎన్నికల్లో హరీశ్ ఇచ్చిన మెజార్టీని మించి, ఈసారి సిద్దిపేట నుంచి లక్ష మెజార్టీ ఇచ్చి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలి. కరీంనగర్‌లో ఉన్నత విద్యావంతుడైన వినోద్‌ను పార్లమెంటుకు పంపాలి. - కేసీఆర్

## నేడు కేసీఆర్ మీడియా సమావేశం

తెలంగాణభవన్‌లోమధ్యాహ్నం ఒంటిగంటకు.. › 5



› 10

## కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్

జూన్ 1 వరకు మంజూరు

ఎన్నికల వేళ ఢిల్లీ సీఎంకు ఊరట

50 రోజుల తర్వాత విడుదల

ఆఫీసుకెళ్లొద్దు, ఫైళ్లపై సంతకాలు చేయొద్దు.. సుప్రీం షరతులు



› 9

## క్రిశాంక్ విడుదల

ఓయూ సర్క్యులర్ కేసులో బీఆర్‌ఎస్ నేతకు బెయిల్

## కాంగ్రెస్‌కు ఈసీ నోటీసు

కేసీఆర్‌పై రేవంత్ ఉపయోగిస్తున్న భాష పట్ల అభ్యంతరం › 8

48 గంటల్లో వివరణకు ఆదేశం

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE

Vencobb FRESH CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 69 | 140 | 235 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 162 | 267 |

Conditions Apply

Issued in the interest of consumers





# రైతుబంధుపై బందూక్

## పెట్టుబడి సాయం ఖతం.. దళారి దందా ఖాయం



గుట్టలు, చెట్లకు రైతుబంధు ఇవ్వం. సర్వే చేసి వీటన్నింటినీ తొలగిస్తాం. అందుకే గ్రామాల్లో రైతుబంధు కావాలనుకునే వాళ్లను దరఖాస్తు చేసుకోవాలని చెప్పు న్నాం. అసెంబ్లీలో చర్చపెట్టి కొత్తగా తీసుకొస్తాం. -సీఎం రేవంత్



ఇక నుంచి అర్హులకు మాత్రమే రైతు బంధు ఇస్తాం. పెట్టుబడి పంపిణీలో మార్పులు చేస్తున్నాం. ఎన్నికలు ముగియగానే నిబంధనలు రూపొందించి పంట పెట్టుబడి ఎవరికి ఇవ్వాలనేది నిర్ణయిస్తాం - మంత్రి తుమ్మల



ఐదు.. పది ఎకరాలకు రైతుబంధు పరిమితం చేయాలి. కొండలు, గుట్టలకు కూడా గత ప్రభుత్వం ఇచ్చింది. దీనివల్ల ప్రజాధనం అంతా వృథా అవుతుంది. - కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

- పంట వేసిన భూమికే ఇస్తామంటున్న ప్రభుత్వం
- మార్పులు చేస్తున్నామన్న సీఎం, మంత్రులు
- దళారి రాజ్యం, లంచగొండి వ్యవస్థకు ఆజ్యం
- మళ్లీ పైరవీల జోరు.. పంట నమోదుకూ లంచం
- కాలు కదపకుండా ఖాతాలో పైసలేసిన కేసీఆర్
- దస్త్రం, దరఖాస్తు లేదు.. లంచం అంతకన్నా లేదు
- వ్యవసాయాన్ని స్థిరీకరించిన బీఆర్‌ఎస్ సర్కారు
- కన్నుకుట్టిన కాంగ్రెస్... పథకాన్ని ఆపేందుకు కుట్ర
- పనికిమాలిన షరతులతో ఆగంకానున్న సాయం
- ఎవరికి వస్తుందో, ఎవరికి రాదో.. తెల్వని పరిస్థితి
- ఇదే జరిగితే బీడుగా మారనున్న సాగు భూములు

హైదరాబాద్, మే 10 (నమస్తే తెలంగాణ): రైతుబంధు పథకం.. ఉమ్మడి రాష్ట్రంలో అస్తవ్యస్థంగా ఉన్న వ్యవసాయరంగాన్ని గాడిలో పెట్టింది. చితికిపోయిన రైతుల బతుకులను చిగురింపజేసింది. ఒకప్పుడు అన్నమో రామచంద్రా..! అంటూ దేహించిన తెలంగాణ.. ఇప్పుడు దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగేలా చేసింది. ఇలా కేసీఆర్ తెచ్చిన ఈ పథకం వ్యవసాయ రంగంలో, రైతుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిందనటంలో ఎవరికీ సందేహం లేదు. అంతగొప్ప పథకాన్ని చూసి కాంగ్రెస్ ప్రభుత్వానికి కన్నుకుట్టినట్టు ఉన్నది. అందుకే రైతుబంధు పథకాన్ని ఖతం చేసేందుకు కంకణం కట్టుకున్నట్టు ఉన్నది. ఆరేండ్లుగా సవ్యంగా అమలవుతున్న ఈ పథకంలో కోతలు పెట్టేందుకు కత్తులు నూరుతున్నది. తలాతోక లేని షరతులను తెరపైకి తీసుకొస్తున్నది. తద్వారా రాజులా బతుకుతున్న తెలంగాణ రైతులను మళ్లీ › IIవ పేజీలో

## తడిసిన ధాన్యం కొనాలె

**రోడ్డెక్కిన రైతులు.. సర్కారుపై మండిపాటు**

- కొనుగోళ్ల జాప్యంపై కామారెడ్డి, నిర్మల్ జిల్లాల్లో రాస్తారోకో
- ధాన్యం కొంటామన్న హామీతో శాంతించిన అన్నదాతలు
- కేసీఆర్ ప్రభుత్వం ఏనాడూ ఇబ్బంది పెట్టలేదని కితాబు



తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ జిల్లా ఖానాపూర్-తర్లపాడ్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న ఖానాపూర్ రైతులు

ఖానాపూర్ టౌన్, బీబీపేట్/మాచారెడ్డి, జడ్చర్ల మే 10 : రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని పలు జిల్లాల రైతులు డిమాండ్ చేశారు. శుక్రవారం కామారెడ్డి, నిర్మల్ జిల్లాల రైతులు రోడ్డెక్కారు. ధాన్యం కొనుగోలులో సర్కార్ జాప్యాన్ని నిరసిస్తూ రాస్తారోకో చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఏనాడూ రైతులను ఇబ్బంది పెట్టలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినదించారు. చేతికొచ్చిన పంట వర్షం › 8వ పేజీలో

# తొడగొట్టిన బీఆర్‌ఎస్

## కాంగ్రెస్, బీజేపీ ఆశలకు గండి.. 'ది స్టేట్స్‌మన్' కథనం

The Statesman

హైదరాబాద్, మే 10 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఐదు నెలల్లోనే బీఆర్‌ఎస్ పార్టీ అనూహ్యంగా పుంజుకున్న వైనంపై 'ది స్టేట్స్‌మెన్'లో ఆసక్తికర కథనం ప్రచురితమైంది. రాజకీయ రణక్షేత్రంలో బీఆర్‌ఎస్ పడిలేవడంతో లోక్‌సభ ఎన్నికలపై కాంగ్రెస్, బీజేపీ పెట్టుకున్న ఆశలకు గండిపడిందని విశ్లేషించింది. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ద్విముఖ పోటీ ఉంటుందనుకున్న స్థానాల్లోనూ బీఆర్‌ఎస్ రేసులోకి దూసుకొచ్చి త్రిముఖ పోటీగా మార్చిందని పేర్కొన్నది. 'ది స్టేట్స్‌మెన్' కథనం ప్రకారం... లోక్‌సభ ఎన్నికల కార్యక్షేత్రాన్ని జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌కు వదిలిపెట్టకుండా.. పట్టుదల, వ్యూహాత్మక అడుగులతో ఆ రెండు పార్టీలకు బీఆర్‌ఎస్ పార్టీ గట్టి పోటీ ఇస్తున్నది. తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా, కేసీఆర్ సొంత నియోజకవర్గం మెదక్‌తో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన మహబూబ్‌నగర్‌లో తీవ్ర పోటీ నెలకొన్నది. లోక్‌సభ సీట్లపై చాలా ఆశలు పెట్టుకున్న అధికార కాంగ్రెస్‌ను, బీఆర్‌ఎస్ ఓట్లను తమవైపు తిప్పుకొని లబ్ధి పొందాలని బీజేపీ భావించగా, ఆ పార్టీ ఆశలపై బీఆర్‌ఎస్ గట్టి దెబ్బకొట్టింది. కేసీఆర్ రాజకీయ వ్యూహాలతో రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో త్రిముఖ పోటీ నెలకొన్నది. బీజేపీ సిట్టింగ్ స్థానాలైన కరీంనగర్, సికింద్రాబాద్‌తో పాటు కాంగ్రెస్ బలహీనంగా › 5వ పేజీలో

## రేవంత్ రెడ్డి బాబు మనిషి

**ఏపీలో టీడీపీ గెలుపుకోసమే కాంగ్రెస్ కృషి**

**పగలు బీజేపీ, రాత్రి కాంగ్రెస్‌తో బాబు కాపురం**

**కడప ఎన్నికల ప్రచార సభలో ఏపీ సీఎం జగన్**



హైదరాబాద్, మే 10 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చంద్రబాబు మనిషని ఏపీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ చంద్రబాబు కోసమే పనిచేస్తున్నదని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం కడప జిల్లాలో మాట్లాడారు. చంద్రబాబు బాగా ముదిరిపోయిన తొండ అని › 8వ పేజీలో

## వడ్ల కుప్పపైనే కుప్పకూలిన రైతు



వారం రోజులుగా ధాన్యం ఆరబెట్టిన యాదాగౌడ్

కొనుగోలు కేంద్రంలోనే గుండెపోటుతో మృతి

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డిలో విషాదం › 8

# మైనార్టీ గురుకులాలకు కుదింపు కుదుపు





- సిబ్బంది లేక సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లకు కత్తెర
- రాజేంద్రనగర్ సెంటర్ బార్కస్‌కు తరలింపు
- ఒకేచోట నిర్వహణకు మైనార్టీ సొసైటీ నిర్ణయం
- టెమ్రిస్ నిర్ణయంపై తీవ్ర అభ్యంతరాలు

హైదరాబాద్, మే 10 (నమస్తే తెలంగాణ): నైపుణ్యం ఉన్న ఫ్యాకల్టీ దొరకడం లేదని చెబుతూ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ (టెమ్రిస్) పరిధిలోని సీవోఈలను కుదించాలని నిర్ణయించారు. ఇప్పటికే రాజేంద్రనగర్ సీవోఈని బార్కస్‌కు తరలించారు. అక్కడ ఉన్న పార్ట్‌టైం, గెస్ట్‌ఫ్యాకల్టీని తొలగించారు. దీంతో సొసైటీ తీరుపై విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద సీవోఈలను ఎత్తివేసేందుకు › 9వ పేజీలో

## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్ 12 మంది నక్సల్స్ మృతి

› 10

- నక్సల్స్ శిబిరాన్ని చుట్టుముట్టి బలగాల కాల్పులు
- ఘటనలో అగ్రనేత కూడా ఉన్నట్టు సమాచారం
- 5 నెలల్లో ఛత్తీస్‌గఢ్‌లో 103 మంది నక్సల్స్ మృతి

